01ATP31F_01ATP31F.qxd 31-01-2025 PM 11:08 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 01 ఫిబ్రవరి 2025 పేజీలు : 04

జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వెళ్లాడు..

- ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- చంద్రబాబు వాటిని తీరుస్తూ.. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు
- రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి భూమి పూజలు, నూతన రోడ్లు ప్రారంభం
- ఎంపి అంబికాతో కలిసి మౌనగిరి క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సునీత

స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపి అంబికా లక్ష్మినారాయణ, పరిటాల శ్రీరామ్

రామగిరి, జనవరి 31 ప్రభాతవార్త

జగన్ పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిపోతే, ముఖ్యమంత్రి చంద్రబాబు వాటన్నింటినీ తీరుస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజక వర్గంలో పలు చోట్ల రోడ్ల నిర్మాణాలకు భూమి పూజలు, నిర్మాణం పూర్తైన రోడ్లను వారు ప్రారంభించారు. ముందుగా శుక్రవారం ఉదయం రాప్తాడు మండలం హంపాపురం సమీపంలోని మౌనగిరి ఆంజినేయస్వామి దేవస్థానం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపి అంబిక, ఎమ్మెల్యే సునీత భూమి పూజ చేశారు. అనంతరం ఎంపి అంబికా లక్ష్మినారాయణ కేటాయించిన 20 లక్షల నిధులతో ఈరోడ్డునిర్మాణం చేపడుతున్నారు. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపి అంబికా దంపతులు కూడా పాల్గొన్నారు. ఒక పండుగ వాతావరణంలో ఈభూమిపూజ కార్యక్రమం జరిగింది. అనంతపురంఎంపి అంబికాలక్ష్మినారాయణ దంపతులతో పాటు ఎమ్మెల్యేసునీత మౌనగిరి ఆంజినేయస్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం రామగిరి మండలం ఎగువపల్లి నుంచి కొత్తగా దిగకుంట వరకు వయా పి.ఆర్.కొట్టాల గ్రామం మీదుగా 3 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించే 5 కిలోమీటర్లు తారు రోడ్డుకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ భూమిపూజ చేసి, స్వయంగా హిటాచి నడిపి శ్రీరామ్ పనులు ప్రారంభించారు. అనంతరం పి.ఆర్.కొట్టాల గ్రామంలో 29.50 లక్షలు, ఎస్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ పనులకు ఇంకనూ అవసరమైన 40లక్షల నిధులను సమకూర్చుతామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తునపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని చేయకుండా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. 10 లక్షల కోట్లు అప్పులు చేసి జగన్ దిగిపోతే, ప్రతి ఏటా దీనికి 71 వేల కోట్లు అసలు, వడ్డీ ఈ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందన్నారు. పైగా వివిధ శాఖల్లో చెల్లించాల్సిన బకాయిలే 1లక్షా 40వేల కోట్లు ఉన్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో బకాయిలు పెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

పైప్‌లైన్ పనులు వేసవిలోపే పూర్తి చేయడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు..!

- ఎంపీ నిధులతో త్వరోనే మైక్రో ఫిల్టర్స్‌ను ఏర్పాటుచేసి శుద్ధ నీటిని అందిస్తాం
- నియోజకవర్గంలోని ఇతర గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు
- ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ఉదిరిపికొండ-ఉరవకొండ తాగునీటి ప్రత్యేక పైప్‌లైన్ పనుల పరిశీలించిన మంత్రి

చిన్నముష్టూరు గ్రామ సమీపంలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులకు సూచనలు చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

తాగునీటి పైప్‌లైన్ పనులను పూర్తి చేయడానికి 6 నుంచి 8 నెలల సమయం పట్టే పరిస్థితులు ఉండగా యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక చర్యలు చేపట్టి వచ్చే వేసవిలోపే పూర్తి చేయడానికి 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఉరవకొండ మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామ సమీపంలో కళ్లంబండఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడ జరుగుతున్న ఉదిరిపికొండ-ఉరవకొండ తాగునీటి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు పనులను పరిశీలించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ విలేఖరులతో మాట్లాడుతూ పీఏబీఆర్ నుండి ఉదిరిపికొండ వరకు పైప్‌లైన్ పనులు గతంలోనే పూర్తి చేశామని ఇప్పుడు అక్కడి నుండి ఉరవకొండతోపాటు మరికొన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక పైప్‌లైన్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా ఉరవకొండ పట్టణానికి తాగునీటి సమస్య లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

పట్టణానికి సరఫరా అవుతున్న తాగునీటి క్వాలిటీ సరిగ్గా లేదని ప్రజలు సన్నితమైన సమస్యను ఎదురొ ్కంటున్నారని దానికి కారణంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్ళపాటు కొనసాగించి నిర్లక్ష్యమేనన్నారు. ఫిల్టర్ బెడ్ల నిర్వహణ లోపంతో అవి పూర్తిగా పాడయ్యాయని ఇప్పుడు వాటిని టచ్ చేస్తే కుప్పకూలిపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఫిల్టర్ బెడ్లు కట్టడానికి సమయం పడుతుంది కాబట్టి ఆలోపు తాత్కాలికంగా మైక్రో ఫిల్టర్ బెడ్లను ఎంపీ నిధులతో ఏర్పాటు చేయబోతున్నామని తద్వారా తాగునీటి క్వాలిటీ అద్భుతంగా మెరుగుపరుస్తామని దీనికి కొద్ది సమయం పడుతుందన్నారు.

ఒక్కరోజులో అన్నీ చేయడం సాధ్యంకాదని ఒక్కొక్కటిగా చర్యలు చేపడుతూ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్యల లేకుండా పరిష్కరించడానికి చర్యలు చేపడతామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈ ఐజయ్య, సైట్ ఇంజనీర్ దాక్షాయణి, టీడీపీ నాయకులు ప్యారం కేశవానంద తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాలు చాలా విలువైనవి..వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉంది

- బ్లాక్‌స్పాట్ పనులను గడువులోపల పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జనవరి 31 ప్రభాతవార్త

ప్రజల జీవితాలు చాలా విలువైనవని వారిని కాపాడే బాధ్యత మనందరిపై వుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీటి స్టేడియం వద్ద గల వంతెనకు మరమ్మతు కార్యక్రమాలు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం ఆర్టీసి రీజినల్ పరిధిలో 803 మంది డ్రైవర్లు వున్నారని వారిలో గత మాసంలో 296 మందికి నైపుణ్యంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఏపిఎస్ఆర్టీసి ప్రతి ఆరు నెలలకు ఒకసారి రోడ్డు భద్రతకు సంబంధించి ఏపిఎస్ఆర్టీసికి వృత్తి పరమైన శిక్షకులు, కన్సెల్టెంట్‌లు అయిన మహమ్మద్‌హనీఫ్, జెవి రావులతో ప్రమాదానికి గురయ్యే డ్రైవర్లు, సుదూర డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని తెలిపారు. ఆర్టీసి వాహనం ద్వారా ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలని మీడియా సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ఎప్పటికప్పుడు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని పోలీసు, రవాణ శాఖల అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3వతేదీ ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. అనంతపురంనగరంలో 206 సిసి కెమెరాల ఏర్పాటుకు సంబంధించిన టెండర్లను పూర్తి చేసి ఫిబ్రవరి 15 నాటికి ఇన్‌స్టాలేషన్ పూర్తి చేయాని లేనిపక్షంలో మీపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్, గుంతకల్లు, కళ్యాణదుర్గంన, తాడిపత్రి పట్టణ, మండలాల పరిధిలో 37 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని ఈ బ్లాక్ స్పాట్లలో లైటింగ్, హైమాక్స్ లైట్స్, బోర్డు, ఇనుప గ్రిల్, బోర్డు, సిగ్నల్ లాంటివి సైన్ బోర్డులను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని నేషనల్ హైవే, ఆర్‌అండ్‌బి, మున్సిపల్, పంచాయతీరాజ్, తదితర సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రోన్ ద్వారా ఫోటో చిత్రీకరణ చేసి బ్లాక్ స్పాట్లలో గుర్తించి వివిధ కార్యక్రమాలు చేపట్టినందుకు అభినందించారు. ప్రమాదాన్ని దేనివల్ల నివారించొచ్చు అని గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం మన బాధ్యతగా చూడాలని అధికారులకు సూచించారు. వివిధ బ్లాక్ స్పాట్‌కు సంబంధించిన పనులను నిర్దేశించిన గడువులోపల పూర్తి చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పి ఇలియాస్‌బాష, డిఎస్‌పి శ్రీనివాసరావు, డిటిసి వీర్రాజు, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ అడిషనల్ మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునరెడ్డి, ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఇఇ, నేషన్ హైవే అధికారులు, ఆర్డీటి కో ఆర్డినేటర్, వివిధ శాఖల అధికారులు, ఎన్‌జిఒలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం - మంత్రి సవిత

ఆర్టీసీ బస్సునడుపుతున్న మంత్రి సవిత

పెనుకొండ జనవరి 31 ప్రభాతవార్త

ఎన్డీఏ కూటమి ప్రధాన లక్ష్యం అభివృద్ధిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖమంత్రి సంజీవరెడ్డి గారి సవిత అన్నారు శుక్రవారం పట్టణం లో ఆర్టీసీ బస్టాండ్ నందు మూడు నూతన ఆర్టీసీబస్సులు ప్రారంభించి, మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సత్య సాయి జిల్లాలో లగ్జరీ,ఎక్స్రెస్ అల్ట్రా పల్లె వెలుగు బస్సులను మొత్తం 85 బస్సు లను ప్రారంభించామన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి అన్ని నియోజకవర్గంల నుండి బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు పుట్ట పర్తి నుంచి శ్రీశైలం మరియు ధర్మవరం నుంచి చెన్నై పుట్టపర్తి మీదుగా తిరుపతికి నూతన బస్సులు ప్రవేశపెట్టామన్నారు. పెనుకొండ డిపో నుండి కర్నూలు మరియు బెంగళూరుకు ఎక్స్రెస్ బస్సులు కూడా ఏర్పాటు చేశామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కొత్త రోడ్లు వేయకుండా, గుంతలు పూడ్చకుండా ప్రయాణికులు ను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన అరా చకాలు, దాడులు అన్ని ఇన్ని కాదని,144 సంవ త్సరాలకు ఒకసారి జరిగే మహాకుంభ మేళలో జగన్ మోహన్ రెడ్డి, మరియు వైసీపీ నాయకులు, పోయి గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసిన ఆ పార్టీ చేసిన అరాచకాలు కు మోక్షం మరో 144 సంవత్సరాలైనా మోక్షం లభించదని వైసిపి నాయకులపై మంత్రి మండిపడ్డారు. కార్యక్రమంలో కూటమి నాయకులు శ్రీరామ్ యాదవ్ నారాయణస్వామి చంద్రకాంతమ్మ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయల ఎస్టీ అంశాన్ని కేంద్రానికి నివేదించండి

- సిఎస్‌ను కోరిన ప్రభుత్వ విప్ కాలవ

సిఎస్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, జనవరి 31 ప్రభాతవార్త:

వాల్మీకి బోయల చిరకాల వాంచ అయిన ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై సాధ్యమైనంత త్వరగా కేంద్రానికి సానుకూల నివేదిక పంపాలనని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విజయవాడ క్యాంపు కార్యా లయంలో ఆయన సిఎస్‌తో సమావేశమై ఈ విషయంపై చర్చించారు. దశా బ్దాల కాలంగా వాల్మీకి బోయలు ఎస్టీ సాధన కోసం అనేక పోరాటాలు చేస్తు న్నారన్నారు. న్యాయమైన బోయల కోర్కెను తీర్చడానికి చంద్రబాబు నాయు డు చిత్తశుద్ధితో ప్రయత్నించారన్నారు. అందులో భాగంగా 2017 డిసెంబ రులో రాష్ట్ర శాసనసభ ద్వారా తీర్మాణం చేయించి కేంద్రానికి పంపా రని గుర్తుచేశారు. తరువాత కేంద్రం కొన్ని వివరాలను కోరగా, వాటిని సమాధా మివ్వాల్సిన జగన్ ప్రభుత్వం అనవసరంగా ప్రాంతీయ విభేదాలను సృష్టించి కేవలం రాయలసీమ జిల్లాల వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తిస్తే సరిపోతు ందని ఒక తప్పుడు నివేదికను కేంద్రానికి పంపి సమస్యను మరింత జటిలం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో వాల్మీకి, బోయ సంఘం ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు ఈ అంశంలో న్యాయం చేయాలని జాతీయ ఎస్టీ కమి షన్‌ను ఆశ్రయిం చారని కాలవ తెలి పారు. పలు మార్లు సందరు విషయాన్ని విచారించిన కమీ షన్ దీనిపై తదుపరి చర్యల కోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించిం దన్నారు. కాబట్టి ప్రస్తుత ఎన్‌డిఏ ప్రభుత్వం 2017 డిసెం బరు లో చంద్రబాబు సర్కారు చేసిన తీర్మానానికి కట్టుబడి ఉందన్న విషయాన్ని వివరిస్తూ, కేంద్రానికి స్పష్టం చేయాలని కాలవ సిఎస్‌ను కోరారు. ఈ మేరకు సాధ్యమైనంత త్వరగా సమాధానం పంపడం తో పాటు సదరు విషయాన్ని జాతీయ ఎస్టీ కమిషనుకు కూడా నివేదించాలని ఆయన విన్నవించారు.

అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- పాలు, గుడ్లు, పౌష్టికాహారాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే - పిల్లలకు, గర్భిణీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందాలి - ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దన్న ఎమ్మెల్యే సునీత

గుడ్లను, పాలపాకెట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, జనవరి 31 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నేపథ్యంలో ఆమె రాప్తాడులోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లారు. అక్కడ పిల్లలు ఎంత మంది ఉన్నారు. ఎంత మంది హాజర య్యారన్నది ఆరా తీశారు. అంగ´న్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణీలు, బాలింతలు ఎంత మంది ఉన్నారు. వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

పాలు, గుడ్లు, పౌష్టికా హారం నాణ్య తను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందాల్సినవి క్రమం తప్పకుండా అందించాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. బాలింతలు, గర్భిణీలు తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

వాసవిమాతకి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అమిలినేని

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును సన్మానించిన ఆర్యవైశ్య సోదరులు ,వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని.

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవా రం అధికారికంగా నిర్వహిస్తుండటంతో శుక్రవా రం ఆలయ కమిటి ఆహ్వానం మేరకు అమ్మవారి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీసులు తీసుకుని తీర్థప్రసా దాలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దిరెడ్డి పై ప్రభుత్వం అసత్య ఆరోపణలు

వైసీపీ మండల కన్వీనర్ రాము

హిందూపురం జనవరి 31 ప్రభాతవార్త

వైసీపీ మండల కన్వీనర్ రాము

రాజకీయ రంగంలో పేదల పక్షపాతిగా ఉంటూ ఎమ్మెల్యేగా, మంత్రిగా, ప్రస్తుతం పుంగనూరు ఎమ్మెల్యేగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఆయనపై భూ అక్రమదారు దంటూ ఆరోపిస్తూ విచారణ పేరుతో కూటమి ప్రభుత్వం సబ్ కమిటీని నియమించడం శోచనీయమని హిందూపురం రూరల్ వైసీపీ కన్వీనర్ సంతేబిదనూర్ రాము ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రాజకీయ రంగంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సీఎం చంద్రబాబు నాయుడు తో సమకాలీదని ఆయన ఎన్నో ఆటుపోట్లు చూసి ప్రతి ఎన్నికల్లో ప్రజల అభిమానాన్ని పొంది ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి ప్రజాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అటవీ భూములు ఆక్రమించుకున్నారని, ప్రభుత్వ నిధులతో తమ వ్యవసాయ క్షేత్రానికి బిటి రోడ్డు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆయనపై సబ్ కమిటీతో పాటు ఎన్ని కమిటీలు వేసిన విచారణలో అసత్యాలని తేలుతాయి అన్నారు.

శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపిపి పవిత్ర

డి.హిరేహాళ్, జనవరి 31 ప్రభాతవార్త:

కానుకను అందిస్తున్న ఎంపిపి ఎం. పవిత్ర

డి.హిరేహాళ్ మండల ఎపిపి ఎం. పవిత్ర శుక్రవారం పలు శుభకార్యాలయాల్లో పాల్గొన్నారు. ఓబుళాపురం గ్రామం నందు సర్పంచ్ బోయ మల్లికార్జున సోదరి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసీదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి మాజీ కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

సబ్సీడి రుణాలకు దరఖాస్తులు చేసుకోండి...

రాయదుర్గం, జనవరి 31 ప్రభాతవార్త:

బీసీ కార్పొరేషన్ స్వయం ఉపాధి సబ్సీడి రుణాలు కోసం దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేయువారి వయస్సు 21 నుండి 50సంవత్సరాల మధ్యలో ఉండాలని తెలిపారు. జనరిక్ మెడికల్ షాపుల కొరకు దరఖాస్తు చేయువారు బి ఫార్మసీ, డి ఫార్మసీ చేసిన వారు అర్హులన్నారు. సబ్సీడి రుణాలు బీసీలకు 48, ఈబిసిలకు 4, కమ్మకు 2, రెడ్డికి 01, ఆర్యవైశ్యకు 2, బ్రాహ్మణకు 1, కాపుకు 3 యూనిట్లుగా ఉన్నాయన్నారు. జనరిక్ మెడికల్ షాపు బీసీలకు 1, ఈబిసి లకు 1 ఉన్నాయన్నారు. దరఖాస్తులు చేయువారు ఈ నెల 31వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వార్డు సచివాలయాల్లో సంబంధిత ద్రువపత్రాలను అందించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

సివిల్ రైట్స్‌పై అవగాహన..

డి.హిరేహాళ్ జనవరి 31 ప్రభాతవార్త:

అవగాహన సదస్సు నిర్వహిస్తున్న తహాసీల్దార్

డి.హిరేహాళ్ మండలంలోని సోములాపురం గ్రామంలో ఆర్డీటీ పాఠశాల నందు ఇన్చార్జి తహసీల్దార్ మునివేలు ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామ్మోహన్, వీఆర్వో వినయ్‌కుమార్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రహదారి భద్రత అవగాహనా సదస్సు

రాయదుర్గం రూరల్, జనవరి 31 ప్రభాతవార్త:

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ అధికారి వై.విశ్వనాథరెడ్డి.

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మోటార్ వాహనాల తనిఖీ అధికారి వై.విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు ఎస్సై, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ అడ్వైసర్లు పాల్గొన్నారు. అనంతరం ఎంవీఐ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలోను 18సంవత్సరాల యవస్సు పూర్తి కాకుండా వాహనములు నడపకూడదని, 18సంవత్సరాలు నిండిన వారు తమకు దగ్గరలో ఉన్న ఆర్‌టిఓ ఆఫీసు నందు సంప్రదించిన యెడల వివిధ రకాలైన ట్రాఫిక్ సిగ్నల్సు, పాటించాల్సిన నియమాలు, మొదలగు వాటి మీద మీకు అవగాహనాఇవ్వడం జరుగుతుందున్నారు. అవగాహన తరువాత కంప్యూటర్‌మీద వివిధరకాల ప్రశ్నలతో ఎల్ఎల్ఆర్ పరీక్షా నిర్వహించబడునని, అది ఉతీర్ణులు ఐన తర్వాత ఆఎల్ఎల్ఆర్ 6నెలలు పాటు చెల్లుబాటులో ఉంటుందని, 30రోజుల తర్వాత మీరు డ్రైవింగ్ టెస్టుకు అర్హులు అవుతారన్నారు. వాహనమును నడపడంలో పూర్తి మెలుకువలు నేర్చుకున్న తరువాత ఆర్‌టిఓ ఆఫీసుకు వెళ్లిన యెడల మీరు తగు పరీక్ష నిర్వహించి డ్రైవింగ్ లైసెన్సు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అట్టి డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవాళ్ళు మాత్రమే వాహనములు నపడానికి అర్హులని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలెనని, ఆలా ధరించని పక్షంలో ఆర్‌టిఏ అధికారులు కానీ, పోలీసు అధికారులు కానీ తనిఖీల సమయంలో గమనించి యెడల లైసెన్సు తాత్కాలికంగా రద్దు చేయటమే కాకుండా అపరాధ రుసుము విధించబడుతుందని తెలిపారు. నాలుగు చక్రాల వాహనాలు పడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించవలెనని, అంతేకాకుండా ఎటువంటి మత్తు పదార్థాలు కానీ, మద్యం కానీ సేవించి వాహనము నడపకూడదని, తప్పనిసరిగా అన్ని రకాల ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేశారు.

సర్వేయర్‌కు ఘనసన్మానం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:

సర్వేయర్‌ను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

శుక్రవారం సాయంత్రం కళ్యాణదుర్గం మండలం ఎమ్మార్వో ఆఫీస్ నందు సర్వేయర్ జి.ప్రభాకర్ ను ఘనంగా సన్మానించారు. సర్వేయర్ జి.ప్రభాకర్ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ జిల్లా సర్వేయర్ గా ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ ద్వారా అందుకొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది మరియు అతని చిరకాల మిత్రులు 1983 ఎస్ఎస్సి బ్యాచ్ అందరూ కలిసి దుష్చాలువాతో పూణాకృతులను చేసి ఘనంగా సన్మానిస్తూ అభినందించారు.

సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 31 ప్రభాతవార్త

యంపిడిఓ. జిఎస్ రామచంద్ర

బీసీ కార్పొరేషన్ నుండి సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని యంపీడీవో జి యస్ రామచంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు 2024 25 సంవత్సరానికి సంబంధించి బీసీ కార్పొరేషన్ ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం బీసీ లు, ఈ బీసి లు ఈ నెల 30 తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్లు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి నెల 7వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. సచివాలయల్లో ఓబిఎంఎస్ఎస్ పోస్టర్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలం లోని బీసీ లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ,మరిన్ని వివరాలకు యం పి డి ఓ కార్యాలయములో సంప్రదించాలని సూచించారు.

అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం

బ్రహ్మసముద్రం జనవరి 31 ప్రభాతవార్త

అవార్డు గ్రహీతకు సన్మానం చేస్తున్న దృశ్యం

మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న నాగిరెడ్డి గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్న ఆర్ఐ నాగిరెడ్డికి శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ సుమతి అధ్యక్షతన రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుమతి మాట్లాడుతూ మన మండల రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఆర్యగా విధులు నిర్వహిస్తున్న నాగిరెడ్డికి అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు అందరిని సమన్వయంతో ముందుకు నడుపుతూ రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న నాగిరెడ్డికి అవార్డు రావడం సంతోషమన్నారు. డిప్యూటీ తాసిల్దార్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ ఐ నాగిరెడ్డి రెవెన్యూ సేవలు ఎప్పటికప్పుడు పరిష్కరించి సమస్యలు లేకుండా చేస్తున్న నాగిరెడ్డికి అవార్డు రావడం ఎంతో సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుకర్ణ విఆర్ఓ లు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

వేల గొంతులు లక్షల డబ్బులు మహాప్రదర్శనకు వేలాదిగా తరలిరండి

ఎమ్మార్పీఎస్ అనంతపురం,సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ.

శెట్టూరు, జనవరి 31 ప్రభాతవార్త.

ఎమ్మార్పీఎస్ అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఫిబ్రవరి 7వ తేదీన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలుకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు హైదరాబాద్ నడిబొడ్డున తలపెట్టిన వేల గొంతులు లక్షల డప్పులు మహాప్రదర్శనకై అన్ని ప్రజాసంఘాల నాయకులు,మాదిగ ప్రజలు, ఐక్యమత్యంతో ఎస్సీ వర్గీకరణ అమలను సాధించుకుందాం, సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ఏడుగురుతో కూడిన ధర్మాసనంతో ఎస్సీ వర్గీకరణ అనుకూల తీర్పు ఇవ్వడం జరిగింది, ఈ సుప్రీంకోర్టు తీర్పును కూడ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమల పరచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అందుకు నిరసనగా అనంతపురం సత్యసాయి జిల్లాలో ఉన్న మాదిగ ప్రజలు,నాయకులు కార్యకర్తలు, మాదిగ మహిళలు వేలాదిగా డప్పులతో హైదరాబాద్ నడిబొడ్డున వేల గొంతులు లక్ష డబ్బులు మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు పిలుపునివ్వడమైనది.

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు బంద్ విజయవంతం...

వినాయకసర్కిల్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు.

రాయదుర్గం, జనవరి 31 ప్రభాతవార్త:

అనంతపురంలో గత వారం రోజుల క్రితం నారాయణ విద్యా సంస్థలలో విద్యార్థి కళాశాల భవనం పై నుంచి దూకి మరణిస్తే ఇంతవరకు విద్యాసంస్థల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేయలేదని, కావున ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ బంద్‌కు విద్యా సంస్థల యాజమాన్యాలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజినేయులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు బంగి శివ, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు అనిల్ తదితరులు మాట్లాడుతూ గత వారం రోజులు విద్యార్థి మరణించ గడుస్తా ఉన్నా నేటి వరకు జిల్లాలో ఉన్నటఉువంటి పోలీస్ యంత్రాంగం నారాయణ కళాశాల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేయకుండా ఉండడం వెనుక అంతర్యం ఏమేమిటని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని విద్యార్థి సంఘాల తరుపున ప్రశ్నించారు. మంత్రి నారాయణ కళాశాల కాబట్టే ఇంతవరకు విద్యాసంస్థల యాజమాన్యాల పైన కేసు నమోదు చేయలేదని విద్యార్థి సంఘం నాయకులు మండిపడ్డారు. జిల్లాలో ఉన్న ఆర్ఐఓ ఇంతవరకు విద్యార్థి ఎందువల్ల చనిపోయాడు, ఏమి జరిగిందని కనీసం నారాయణ కళాశాల వైపు కన్నెత్తి చూడకుండా విచారణ జరపకుండా తమ కార్యాలయానికి ముడుపులు అందితే చాలు విద్యార్థులు ప్రాణాలు ఎటుపోయినా మాకు పరవాలేదన్న రీతిలో జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ వ్యవహరిస్తున్నారన్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన తర్వాత విద్యార్థులకు పెద్దపీట వేస్తామని రాష్ట్ర మంత్రులు పత్రికా సమావేశాలలో తెలుపుతునన్నప్పటికి జిల్లాలలో ఒక విద్యార్థి చనిపోయిన ఇంతవరకు రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క మంత్రులు కూడా మాట్లాడకుండా ఉండడం వెనుక మంత్రులు కూడా కాబట్టే ఎవరూ కూడా ఈ ఘటనకు సంబందించి మాట్లాడలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తన క్యాబినెట్ మినిస్టర్ అనేది పక్కన పెట్టేసి విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించకపోతే ఈ సంఘటన పైన త్వరలో చలో విజయవాడ కార్యక్రమానికి కూడా పిలుపునిస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, తరుణ్, వంశీ, మున్నా, సచిన్, కార్తీక్, పవన్, పుష్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, వలి, దేవరాజ్, అనిల్, లక్ష్మనన, గణేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు జోసెఫ్, మంజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు సచివాలయాలకు ఇంటర్‌నెట్ బంద్

గుత్తి, జనవరి 31 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో వున్న 12వవార్డు సచివాలయంలో అధికారులు ఇంటర్‌నెట్ సౌకర్యంపై బిల్లులు చెల్లించకపోవడం వల్ల పౌరసేవలు స్తంభించిపోయాయి. గత రెండు నెలలుగా దాదాపు 15 వేల రూపాయల బిల్లులను అధికారులు బకాయి పడ్డారు. ఈ నేపథ్యంలో 11వవార్డు సచివాలయం మినహా మిగిలిన సచివాలయాలకు టెలికాం అధికారులు తమ సేవలను నిలుపుదల చేశారు. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా మాట్లాడుతూ రెండు రోజుల్లోగా సమస్యను పరిష్కరించి ఇంటర్‌నెట్ సేవలను పునరుద్ధరిస్తామని తెలిపారు. ఇప్పటికే బకాయిలను చెల్లించామన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు చర్యలు చేపట్టామన్నారు.

రమేష్ ను సన్మానించిన రమానందన్

హిందూపురం జనవరి 31 ప్రభాతవార్త

డి.ఇ.ఆర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

హిందూపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీలో ఉన్న డిఇ రమేష్ కుమార్ ను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ముందస్తుగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ల క్యాంపు రాజకీయం పెనుకొండ సమీపంలోని ఓ రిసార్టులో నిర్వహిస్తుండగా అక్కడికి శుక్రవారంవెళ్లి గజమాలతో రమానందన్ ఘనంగా సత్కరించి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, పిఏ బాలాజీ తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీ వాసవి ఆత్మార్పణ దినోత్సవం

హిందూపురం టౌన్ జనవరి 31 ప్రభాతవార్త

హారతులు ఇస్తున్న మహిళలు

శ్రీ వాసవి కి అభిషేకాలు

ఆర్యవైశ్య కులస్తుల ఇంటి ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మర్పణ దినోత్సవం శుక్రవారం పట్టణంలో నిర్వహించారు. లేపాక్షి రోడ్ లో ఉన్న శ్రీ అష్టలక్ష్మి, శ్రీ వాసవి దేవాలయంలో వేకువజామునే విశేషాలు అలంకరణలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కోట ప్రాంతంలో ఉన్న శ్రీ వాసవి మాత ఆలయంలో ఉదయం ప్రత్యేక హోమాలను నిర్వహించారు. సాయంకాలం వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో 101 రకాల పిండి వంటలను అమ్మవారికి నైవేద్యంగా పెట్టారు. తదుపరి సామూహికంగా హారతులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవస్వామి ఆలయంలో మోని అమావాస్యా, కంకణదారణ పూజలు

మూడు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు

పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు..

ఘనంగా కూష్మాండ దీపోత్సవం

ధర్మవరం, జనవరి 31, (ప్రభాతవార్త)

ధర్మవరం పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న కాలభైరవస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు మోని అమావాస్య, కంకణదారణ, మాఘమాస ప్రారంభ పూజలు ఘనంగా జరిగాయి. మోని అమావాస్య నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. పట్టణంతో పాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి.. దీపోత్సవంలో పాల్గొన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయ పై దీపాలు వెలిగించారు. పూజల అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం చేపట్టారు. మోని అమావాస్యా ఎంతో ప్రత్యేకమైన రోజని పూజారి ధనుంజయ ఆచారి తెలిపారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి, కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి.. అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. గురు, శుక్రవారాల్లో స్వామి ఎదుట ఉంచి పూజించిన కంకణాలను పూజారి ధనుంజయ్ ఆచారి భక్తులకు అందజేశారు. మరోవైపు మాఘమాస ప్రారంభం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఘనంగా వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

గుత్తి, జనవరి 31 ప్రభాతవార్త

యాగం చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీవాసవిమాత కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాకం శ్రీకాంత్, కిషోర్‌బాబు, కోశాధికారి శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, వెంకట్, జక్కా మహేష్, రాధాదేవి, కృష్ణవేణి, గీత, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో బాలికల భవితకు అవరోధం

-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కొండసాని రజిత

గోరంట్ల, జనవరి 31 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బాల్య వివాహాలతో అనేక అవరోధాలు వున్నాయని ముఖ్యంగా బాలికల భవిత ప్రమాదంలో పడుతుందని ఐసిడిఎస్ గోరంట్ల మండల సూపర్‌వైజర్ రజిత కొండసాని పేర్కొన్నారు. గోరంట్లలోని రామశంకరయ్యకాలనీ, పులేరురోడ్డులోని సంచార జీవనం సాగించే వారి కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సదస్సులో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికలపై లైంగిక వేధింపులు, ఫోక్సో కేసులు, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాతా, శిశువుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. కిషోర బాలికల్లో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఐసిడిఎస్ కౌన్సిలర్ శివలత, సోషల్ వర్కర్ వనజాక్షి, పంచాయతీ సెక్రటరీ సౌమ్య, మహిళా పోలీసులు లక్ష్మి, ప్రభావతి, అంగన్‌వాడి వర్కర్లు ప్రమీల, గాయత్రి, నూర్జహాన్, ఏఎన్ఎం మల్లీశ్వరి, ఆశావర్కర్ చిన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్ల సమస్యల పరిష్కారానికి కృషి

గుంతకల్లు, జనవరి 31 ప్రభాతవార్త

మునిస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజుల మునిస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నాగసముద్రం గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా వడ్డెర్లు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర నాయకత్వంతో చర్చించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఆంజనేయులు, తిమ్మాపురం నాగాంజని, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి- మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, జనవరి 30, ప్రభాతవార్త

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

అర్హులైన పేదలందరికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు దశలవారీగా అందిస్తామని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ లో భాగంగా శనివారం పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్ని పంచాయతీల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఉదయం 6 గంటలకే స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యక్తిగత కారణాలతో హైదరాబాదులో ఉన్నందువల్ల ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నారని, అందుకు ప్రజలు మన్నించాలని ఆయన కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒకే రోజులో సుమారు 41,648 మంది అర్హులైన లబ్ధిదారులకు 18.23 కోట్ల రూపాయలు పింఛన్ డబ్బులను ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ జరుగుతోందన్నారు. ఇంత భారీ ఎత్తున నియోజకవర్గంలో ఒకే రోజులో 98 శాతం డబ్బులు అందజేసి ఒక పండుగ వాతావరణం లో ప్రజలకు ప్రభుత్వ సొమ్ము పంపిణీ కావడం ఒక చరిత్ర అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయా మండలాల్లోని స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు సచివాలయ ఉద్యోగులు, కూటమిపార్టీలనాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి మందులు పంపిణీ చేసిన లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి, జనవరి 31 ప్రభాతవార్త

మందులను అందచేస్తున్న రామానందన్

మండల కేంద్రమైన లేపాక్షి ఎస్సి కాలనీలోని క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడైన నరసింహమూర్తికి లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ 42వేల రూపాయల విలువ చేసే క్యాన్సర్ నివారణ మందులను శుక్రవారం అందచేశారు. నరసింహమూర్తికి గతంలో గుండె శస్త్ర చికిత్స జరిగింది. ఉన్న డబ్బులు కాస్త గుండె చికిత్సకు సరిపోయాయి. ఆ తరువాత ఎముకలకు సంబంధించిన క్యాన్సర్ వ్యాధి వుందని నిర్ధారణ కావడంతో దాతల సహకారం కోసం నరసింహమూర్తి పలువురిని ఆశ్రయించారు. ఇందులో భాగంగా మండల టిడిపి కన్వీనర్ జయప్పను సంప్రదించగా విషయాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన రామానందన్ తన సొంత ఖర్చుతో 42 వేల రూపాయల విలువైన క్యాన్సర్ మందులను బాధితునికి అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, టిడిపి నాయకులు దుర్గా, నాని, తదితరులు పాల్గొన్నారు.

కంచిసముద్రం ఎస్సి కాలనీలో రూ.10లక్

09ATP27_09ATP27.qxd 31-01-2025 PM 11:09 Page 1

లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఫ్యాన్ల వితరణ

-ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

భక్తులు సమర్పించిన ఫ్యాన్లు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కర్నాటకకు చెందిన భక్తులు 4 వాల్ ఫ్యాన్లను అందించారని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. కర్నాటక రాష్ట్రం చిత్రదుర్గం, దావణగేరికు చెందిన భక్తులు సరోజ, మంజురాజ్, అనిత, యశోధర్ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఫ్యాన్లను అందించారని వివరించారు.

పార్టీకు పూర్వ వైభవం తీసుకురావడానికి పనిచేయండి

-వివిధ విభాగాల అధ్యక్షులకు సన్మాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల నియోజకవర్గ అధ్యక్షులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో పార్టీకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రజల పక్షాణ నిలబడి సమర్థవంతంగా పనిచేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన పార్టీ అనుబంధ విభాగాలకు నూతనంగా జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులైన ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులను ఆయన షాలువాలుకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పార్టీను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి అన్ని విభాగాలకు బాధ్యులను నియమించారని ఆయన పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ఎం.నరసింహులు, ఎం.నారాయణరెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం

-నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాలవద్ద ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నారాయణ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్న డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా ఉరవకొండలో బంద్ విజయవంతం అయింది. ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రైవేటు విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు, హరూన్ రషీద్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో 11 రోజుల క్రితం నారాయణ కళాశాలలో ఇంటర్ మోదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే వ్యక్తి మూడంతస్తుల భవనంపై నుండి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి కళాశాల యాజమాన్యం ఫీజుల వేధింపులే కారణమన్నారు. ఫీజుల ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే పోలీసులు ఇప్పటి వరకు కళాశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయలేదని వాపోయారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఆర్థిక, బీసీ, ఆరోగ్య శాఖా మంత్రులు ఉండగా ఈ ఘటనపై నోరు మెదపడంలేదన్నారు. నారాయణ విద్యాసంస్థల అధినేత నారాయణ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి ఆత్మహత్య ఘటనపై ఉదాశీనంగా వ్యవహరిస్తోందని మండి పడ్డారు. నారాయణ కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకొని మంత్రి నారాయణను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయాలని అప్పటి వరకు పోరాట ం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాజేష్, సిద్దు, నాయకులు కర్తీక్, హనుమంతు, ఆసీఫ్, తరుణ్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాల మీదకు తెచ్చిన పెన్షన్ తీసుకోవాలన్న ఆశ

-కర్ణాటక నుండి ద్విచక్రవాహనంలో వస్తూ హైవేలో ప్రమాదానికి గురై మృతి -మల్లాపల్లికి చెందిన వృద్ధురాలు వెంకటమ్మ అక్కడికక్కడే మృతి - మనవడు బాలుకు తీవ్రగాయాలు

గోరంట్ల, జనవరి 31 ప్రభాతవార్త

సంఘటనా స్థలంలోనే మృతి చెందిన వృద్ధురాలు

ప్రభుత్వం ప్రతినెలా అందించే పెన్షన్‌సొమ్ముకోసం వస్తూ మార్గమధ్యంలో ప్రమాదానికి గురై ప్రాణాలు పోగొట్టుకుంది ఆవృద్ధురాలు. ఈ సంఘటన గోరంట్ల మండలంలోని 44వ జాతీయ రహదారి వడిగేపల్లి క్రాస్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మల్లాపల్లి గ్రామానికి చెందిన వెంకటమ్మ (75) అనే వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందగా ఆమె మనవడు బాలు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. ప్రతి నెలా ప్రభుత్వం అందించే పెన్షన్ సొమ్ము తీసుకోవాలనే ఉద్దేశ్యంతో కర్ణాటక రాష్ట్రంలోని నగరగేరి వద్ద గల నల్లేనల్లి గ్రామంలో తన కుమార్తె వద్ద వున్న వెంకటమ్మను తీసుకరావాలన్న ఉద్దేశ్యంతో ఆమె మనవడు బాలు అక్కడికి వెళ్లి తన ద్విచక్రవాహనంలో తిరిగి మల్లాపల్లికి వస్తున్న సమయంలో హైవేలోని వడిగేపల్లి క్రాస్ వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో వెంకటమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదంలో బాలు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని వివరాలు సేకరిస్తున్నారు.

డ్రోన్ స్ప్రేకు 10 లక్షలు అందులో సబ్సిడి 8 లక్షలు

అగళి, జనవరి 31 ప్రభాతవార్త

ప్రభుత్వం రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో డ్రోన్ స్ప్రేను అగళి మండలానికి మంజూరు చేసినట్లు ఏఓ శేఖర్‌నాయక్, ఏఈఓ ప్రశాంత్ తెలిపారు. దాని అంచనా వ్యయం 10 లక్షలు కాగా, 8 లక్షలు సబ్సిడి ఉంటుందని తెలిపారు. ఈ డ్రోన్ స్ప్రే హార్టికల్చర్, అగ్రికల్చర్, సెరికల్చర్ పంటలకు మందులు పిచికారి చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ డ్రోన్ పైలెట్‌కు శిక్షణ కూడా ఇస్తామని తెలిపారు. ఐటిఐ, ఇంటర్మీడియెట్ డిగ్రీ చదువుకున్న విద్యార్థులు డ్రోన్ స్ప్రే పైలెట్‌కు శిక్షణ పొందాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై రాజకీయ కక్ష సాధింపులు తగవు

-ఆయనపై కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం వాస్తవ విరుద్ధం

-ప్రకటనలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు వై.భీమరెడ్డి

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ యువ నాయకులు వై.భీమరెడ్డి

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగుతూ అసత్య ప్రచారాలు చేస్తోందని ఇలాంటి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు వై.భీమరెడ్డి వాపోయారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తాము కక్ష సాధింపు చర్యలకు దిగమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెప్పుకొచ్చిన ప్రభుత్వ పెద్దలు క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తప్పుంటే ఏ శిక్షకైనా సిద్ధమని స్వయంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిధున్‌రెడ్డి పలుమార్లు ప్రకటించినా వాటిని పక్కనబెట్టి కూటమి ప్రభుత్వం కొన్ని మీడియా సంస్థలతో కలిసి అతస్య ప్రచారాలు ముమ్మరం చేసిందని వాపోయారు. పజలు అన్ని పరిణామాలను నిషితంగా పరిశీలిస్తున్నారని రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వం ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని అయితే అసత్య ప్రచారాలు, కక్ష సాధింపులకు తావు ఉండకూడదని వై.భీమరెడ్డి అన్నారు.

మాకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోండి

-మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన ఎంపీఈవోలు

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

మంత్రికు సమస్యలు వివరిస్తున్న వ్యవసాయశాఖ ఎంపీఈవోలు

తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వ్యవసాయశాఖ ఎంపీఈవోలు (మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు) విన్నవించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో వారు ఈ మేరకు మంత్రికు వినతిపత్రం అందజేశారు. 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోవున్న సమయంలో 2015లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంపీఈవో వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో తాము పోరాడితేగానీ సచివాలయ నోటిఫికేషన్‌లో పరీక్ష రాసుకోవడానికి అవకాశం ఇవ్వలేదని మాలో కొంత మంది, మా సహచరులకు మాత్రమే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు పొందగలిగారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా 1,386 మంది ఎంపీఈవోలుగా చాలీ చాలని జీతాలతో జీవితాలను గడపాల్సి వస్తోందని మంత్రికు వివరించారు. దీంతో స్పందించిన మంత్రి ఈ విషయాన్ని వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళతానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి, ఉరవకొండ డివిజన్ అధ్యక్షులు గంగన్న, కార్యవర్గ సభ్యులు బులికొండ తిరుపతయ్య, మోహన్ నాయక్, రామకృష్ణ నాయక్, రామాంజినేయులు రమేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

5న కలెక్టరేట్‌వద్ద జరిగే 'వైఎస్సార్‌సీపీ ఫీజు పోరు' జయప్రదం చేయండి

-పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, నాయకులు

ఫీజు పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

ఫిబ్రవరి 5వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే వైఎస్సార్‌సీపీ ఫీజు పోరు ధర్నా కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ఫీజు పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం విప్పడానికి పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఫీజు పోరుకు పిలుపునిచ్చారన్నారు. ప్రభుత్వం నాలుగు త్రైమాసికాలుగా బకాయి పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన 3,900 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాయని, కాలేజీల నుండి పంపిచేస్తున్నాయని తక్షణమే ఈ పరిస్థితిని నివారించాలన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేసి పనులకు వెళ్లే దుస్థితి వచ్చిందని ప్రభుత్వం తక్షణమే తన వైఖరి మార్చుకొని విద్యార్థులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ఎం.నరసింహులు, ఎం.నారాయణరెడ్డి, నాయకులు సి.పి.వీరన్న, ఎం.అశోక్‌కుమార్, మల్లెల జగదీష్, మేకల సిద్దప్ప, ఈడిగ ప్రసాద్, ఎం.బసవరాజు, మూలగిరిపల్లి ఓబన్న, బి.ఆసీఫ్, వడ్డే ఆంజినేయులు, జోగి భీమన్న, వేమయ్య, ఎర్రిస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణస్వామి ఆలయంలో జరిగే రథసప్తమి వేడుకలకు విచ్చేయండి

-ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆహ్వానించిన ఆలయ కమిటీ

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు రథసప్తమి ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఆలయ కమిటీ ఛైర్మెన్ తదితరులు

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయంలో ఫిబ్రవరి 3,4 తేదీల్లో జరిగే రథసప్తమి పర్వదిన వేడుకలకు విచ్చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆలయ కమిటీ ఆహ్వానించింది. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శు క్రవారం మంత్రిను కలిసిన ఆలయ కమిటీ ఛైర్మెన్ సి.చిరంజీవి, కమిటీ సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందించారు. రెండు రోజులపాటు ఆలయంలో విశేష పూజలు, స్వామి వారి కళ్యాణం, హోమాలు కొనసాగుతాయని మంత్రికు వివరించారు.

ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

అమరాపురం జనవరి 31 ప్రభాతవార్త

వాసవి మాతకు విశేష పూజల దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సుప్రభాత సేవ, అభిషేకం, హోమం మరియు విశేష పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రాత్రికి దీపాల ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ , ట్రెజరర్ బాలాజీ,వినుత్, వాదిరాజ్, లక్ష్మీనారాయణ, ఆనందప్ప, అజయ్, రాము, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని రూపుమాపడమే సివిల్స్ రైట్స్ డే లక్ష్యం- ఎస్సై కృష్ణవేణి

సమావేశంలో మాట్లాడుతున్న తాడిమర్రి ఎస్సై

తాడిమర్రి,జనవరి 31(ప్రభాతవార్త)

సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న అంటరానితనాన్ని రూపుమాపి ఎస్సీ ఎస్టీల్లో అవగాహన పెంచడమే సివిల్స్ రైట్స్ డే ముఖ్య ఉద్దేశమని ఎస్సై కృష్ణవేణి పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు దళితులపై కించపరిచే వ్యాఖ్యలు చేపట్టిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ అసిస్టెంట్ హరి ప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ దినేష్ ఏ ఎస్ ఐ చంద్రశేఖర్ రెడ్డి, విష్ణు, శ్రీకాంత్, రమేష్ ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి ఎంపీడీవో నందకిషోర్

బ్రహ్మసముద్రం జనవరి 31 ప్రభాతవార్త

2024 2025 సంవత్సరంకు గాను వివిధ కార్పొరేషన్ ల ద్వారా మండలానికి 34 యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీవో నందకిషోర్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు నిరుద్యోగ యువతీ యువకులు కార్పొరేషన్ రుణాల కోసం ఫిబ్రవరి 7వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు అర్హులైన వారు వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

వేపులపర్తి యూనియన్ బ్యాంక్ హెడ్ క్యాషియర్‌గా ఈశ్వర్

మేనేజర్ చేతుల మీదుగా ప్రమోషన్ లెటర్ అందుకుంటున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 31 ప్రభాతవార్త

మండలంలోని వేపలపర్తి లో ఉన్న యూనియన్ బ్యాంక్ లో పనిచేస్తున్న వేపులపర్తి వాసి ఈశ్వర్ హిందూపూర్ కు బదిలీ పై వెళ్లిన ఈశ్వర్ హెడ్ క్యాషియర్ గా హిందూపూర్ నుండి బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి యూనియన్ బ్యాంకు కు హెడ్ క్యాషియర్ గా ప్రమోషన్ ద్వారా రావడం జరిగింది వేపులుపర్తి వాసి తిరిగి వేపులపర్తికి ప్రమోషన్ ద్వారా తిరిగి క్యాషియర్ గా రావడంతో పలువురు శుభాకాంక్షలు తెలిపారు

సివిల్స్ రైట్స్ డే నిర్వహించిన అధికారులు

బుక్కపట్నం జనవరి 31 ప్రభాతవార్త

మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో శుక్రవారం రోజున సివిల్స్ రైట్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు ఎస్సై కృష్ణమూర్తి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు గ్లాసుల పద్ధతి మానుకోవాలని బాల్య వివాహాలు అరికట్టాలని చదువు అందరికీ ఎంతో ముఖ్యమని యువత చెడు దారిన పడకుండా, పోషక పదార్థాలు కూడినటువంటి ఆహారాన్ని తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ చట్టాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల పింఛన్లు గురించి వివరిస్తూ, అత్యవసర సమయాలలో వాడాల్సినటువంటి డైల్ 100 108 అంబులెన్స్ 104 అంబులెన్స్, సైబర్ మోసాలు వంటి విషయాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

అంగరంగ వైభవంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

మడకశిర టౌన్‌జనవరి 31 ప్రభాతవార్త

వాసవి మాతకు విశేష పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ఆర్యవైశ్య సంఘం సభ్యులు

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పూజా కార్యక్రమంలో వేద పండితులు కుంబాభిషేకం తో మాజీ ఎమ్మెల్సీ కు స్వాగతం పలికారు,ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, పట్టు వస్త్రాలు వాసవి అమ్మవారికి సమర్పించారు,ఈ సందర్భంగా అమ్మవారికి సుప్రభాత సేవ, అభిషేకం,హోమం మరియు విశేష పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రాత్రికి దీపాల ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి .ఆర్యవైశ్య సంఘం నాయకులు గోపాలకృష్ణ ఖి బైసాని కీర్తి కృష్ణ ఖిఆదినారాయణ,బద్రి నారాయణ, కౌన్సిలర్ ఉమా శంకర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎర్రెల్ సత్తి , మంజునాథ్ బైసాని ఆదినారాయణ, సూర్య ప్రకాష్, రత్నయ్య, వెంకటేష్ గుప్తా ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన తహసిల్దార్

అమరాపురం జనవరి 31 ప్రభాతవార్త

తహసిల్దార్‌కు సన్మానం దృశ్యం

అమరాపురం నూతన తహసిల్దార్‌గా లక్ష్మీనరసింహ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, వీఆర్వోలు, సర్వేయర్లు మరియు సిబ్బంది నూతన తహసిల్దార్‌ను శాలువావేసి పూలమాలతోసన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రెవిన్యూ పరమైన సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

విద్యుత్ సబ్ స్టేషన్ కు ముళ్ళకంపలు వేసి రైతులు నిరసన

అమరాపురం జనవరి 31 ప్రభాతవార్త

సబ్ స్టేషన్ ముందు నిరసన దృశ్యం

పండ్ల పరిధిలో కెంకెర గ్రామానికి చెందిన స్వారక్క అనే మహిళ పొలమునకు వెళుతూ శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ షాకు వల్ల హిందూపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు గ్రామ ప్రజలు హేమావతి సబ్ స్టేషన్ వద్ద శుక్రవారంనిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా కెంకెర గ్రామ ప్రజలు మరియు ఎంపీపీ ఈరన్న, నాయకులు రాజగోపాల్, శ్రీనివాస్, హనుమంతరాయ, మంజన్న, హెచ్ శివన్న, గంగాధర్‌గోవిందప్ప కెంచప్ప,ఓబులేష్ ,నరసింహప్ప ,మహాలింగప్ప తదితరులు మాట్లాడుతూ పొన్నం కట్ట సమీపంలో రాగి పంటకు కదురప్ప అనే రైతు శుక్రవారం తెల్లవారుజామున నీరు పెడుతుండగా పొలం వద్దకు అతని భార్య సాకమ్మ వెళుతుండగా అదే సమయంలో పొలంపై వెళ్లిన 11 కెవి విద్యుత్ వైర్లో త్రీఫేస్ విద్యుత్ సరఫరా కావడంతో వైర్ వేలాడి ఆమెకు షాక్ తగిలినట్లు తక్షణం అక్కడ ఉన్న శ్రీనివాస్ అనే వ్యక్తి సబ్ స్టేషన్కు సమాచారం అందించి విద్యుత్ సప్లైని నిలిపి వేసినట్లు పేర్కొన్నారు. తక్షణం 108వాహనం ద్వారా హిందూపురం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నట్లు ఆమె బంధువులు తెలిపారు. విద్యుత్తు వైర్లు క్రింద వేలాడుతుండడంతో పాటు విద్యుత్ స్తంభాలు కూడా వాలిపోయిన పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. విద్యుత్ లో వోల్టేజ్ సమస్య కూడా అధికంగా ఉందని అనేకసార్లు అధికారులకు తెలియజేసిన కూడా పట్టించుకోలేదని వారు విన్నవించారు. తక్షణం అధికారులస్పందించి తగుచర్యలు తీసుకోవాలని వారు విద్యుత్ సబ్స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అధికారుల నుండి న్యాయం జరిగేదాకా ఇక్కడి నుండి కదలమని వారు పేర్కొన్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి పై అసత్య ఆరోపణలు మానుకోండి

వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్

వాగేష్

అమరాపురం జనవరి 31 ప్రభాతవార్త

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై వస్తున్న అసత్య ఆరోపణలను మానుకోవాలని టిడిపి శ్రేణులకు ఎల్లో మీడియాకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం వాగేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రిపై రాజకీయ కక్షలతో అటవీ భూములను ఆక్రమించుకున్నారని ఎల్లో మీడియాలో తప్పుడు కథనాలను ప్రచారం చేయడం ఇది అవాస్తమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కక్షగట్టి అసత్య ఆరోపణలను ప్రోత్సహిస్తూ ఇబ్బంది పాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇది ఏమాత్రం సమంజసం కాదన్నారు. అటవీ భూములను ఆక్రమించుకోవాల్సిన అవసరం మాజీ మంత్రికి లేదని ప్రభుత్వం దీనిపై విచారణ చేసిన కూడా కడిగిన ముత్యంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బయట చేస్తారని దీనిలో ఎలాంటి సందేహం లేదని ఆయన పేర్కొన్నారు. మాజీ

04ATP31_04ATP31.qxd 31-01-2025 PM 11:06 Page 1

ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి కృషి

- ప్రజా దర్బార్‌లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలకు మంత్రికు వివిధ సమస్యలను తెలియజేసి వినతి పత్రాలను అందించారు. వెంటనే స్పందించిన మంత్రి వివిధ శాఖల అధికారులకు ఫోన్‌చేసి సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి త్వరితగ తిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా సాయంత్రం మంత్రి స్థానిక బీబీ జైనబ్బీ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా దర్గా కమిటీ ఆయన్ను ఘనంగా సన్మానించింది. అనంతరం మంత్రి చెరువు కట్టను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో సమస్యలు వింటున్న మంత్రి పయ్యావుల కేశవ్

బీబీ జైనబ్బీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

తనకల్లు, జనవరి 31 ప్రభాతవార్త:

తనకల్లు మండల కేంద్రంలోనని కన్యక పరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే తత్వం, తెలివిగా వ్యాపారం చేసే సత్తా, ఆర్యవైశ్యుల సొంతమని కదిరి ఎమ్మెల్యే కదికుంట వెంకటప్రసాద్ అన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల కుట దైవం అయిన వాసవీ మాత బౌతిక దేహాన్ని విడిచి భగవంతునిలో ఐక్యమైన రోజునే వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. అమ్మవారు భూమిని విడిచివెళ్లే సయంలో తాను ఆదిపరాశక్తి అవతారమని, స్త్రీల గౌరవాన్ని, ధర్మాన్ని కాపడటానికి వాసవీ మాత అవతారంలో వచ్చానని, పురాణాలు చెబుతున్నాయన్నారు. వాసవీ మాత సందేశాలను త్యాగం, శాంతి, కలిసి బ్రతకడం వంటి విలువలను నిలబెట్టేలా ఆర్యవైశ్యులు జీవిస్తున్నా రన్నారు. వాసవీ మాత మనకు నేర్పించిన పాఠాలు ఎంతో గొప్పవని ప్రపంచంలో శాంతి స్థాపనకు ఉపయోగపడుతాయన్నారు. అందుకే వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాటప్రకారం మొదటి హామీని నెరవేర్చినట్లు చెప్పారు. ఆర్య వైశ్యులకు మొదటి నుండి కష్టపడేతత్వం ఉందని, తెలివితేటలతో వ్యాపారాలు చేసి మిగిలిన వర్గాలకు సాయంగా ఉన్నారన్నారు. వారికి మోసం చేయడం తెలియదని, సేవా కార్యాక్రమాల్లో ముందుంటారన్నారు. త్వరలోనే ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు రూ.140కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. పేద ఆర్యవైశ్యులకు సబ్సిడి రుణాలు అందిస్తామన్నారు. ఆర్యవైశ్యు లకు స్మశాన వాటికి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను కోరగా వెంటనే ఎంపిడిఓకు చెప్పి వెంటనే నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఆర్యవైశ్యులలో పేద వర్గాల వారికి త్వరలోనే ఇంటి పట్టా లతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవై శ్యుల సంఘం అధ్యక్షు లు రామాంజి నేయులు, సభ్యులు నాగేంద్రప్రసాద్, సతీష్, అనిల్, నగేష్, తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్య దర్శి నాగేంద్రప్ర సాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్‌కుమార్, సోంపాలెం నాగభూషణ, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

వాసవి మాత త్యాగం, ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

- వాసవి మాత ఆత్మార్పణ - అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

వాసవి మాత ఆత్మార్పణ కార్యక్రమాల దృశ్యాలు

అనంతపురం అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త

కష్టపడి పని చేసే తత్వం, తెలివిగా వ్యాపారం చేసే సత్తా, సేవా కార్యక్రమాల్లో ముందు గుణం ఆర్యవైశ్యుల సొంతమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో శుక్రవారం జరిగిన వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. పాతూరు, కొత్తూరు అమ్మవారి శాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి పండితులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. రెండు ఆలయాల్లో అమ్మవార్లకు అధికారికంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పట్లు వస్త్రాలు సమర్పించారు. కొత్తరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితోపాటు ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూరు అమ్మవారి శాలలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల కుల దైవం వాసవి మాత భౌతిక దేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజునే వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు అమ్మవారి శాల ఆలయ కమిటీ సభ్యులు మచ్చా నరసింహులు, మిట్ట ఆంజినేయులు, మనోజ్, సూర్య ప్రకాష్, తాటి మధు, కృష్ణం, రఘు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రత్నమయ్య, పాతూరు ఆలయ కమిటీ సభ్యులు, చల్లా కృష్ణ రంగయ్య, గర్జాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గత పాలకులు రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు

- రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు కృషి చేస్తున్నారు - దావోస్ నుండి అనేక పరిశ్రమలు తెస్తున్నారు

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, జనవరి 31 ప్రభాతవార్త

గత వైకాపా పాలకులు 10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని చిన్నాభిన్నంచేశారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ప్రతి ఏడాది వడ్డీతో కలిపి 70 వేల కోట్లు అప్పు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దావోస్ నుండి అనేక పరిశ్రమలను తీసుకొస్తూ 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలు తమపై నమ్మకంతో 164 సీట్లను గెలిపించాలని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిపాలన కొనసాగుతోందన్నారు. ఎన్నికల హామీలను క్రమంగా అమలు చేస్తున్నామని ప్రస్తుతం దీపం పథకం కింద ఉచిత గ్యాస్, సామాజిక పెన్షన్ల పెంపుతో పాటు మెగా డిఎస్‌సిని ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాజధానిలో అభివృద్ధి పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, చంద్రబాబు కలిసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోం దన్నారు. ప్రధాన గా నియోజ కవర్గంలో ఎన్నడూ లేనివిధంగా అనతికాలంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద కోటి రూపాయల వరకు బాధితులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమా వేశంలో నాయకులు గుమ్మ నూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు తలారి మస్తానప్ప, మున్సిపల్ కౌన్సెల్ మెంబర్ న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ అంజి, నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

వాసవి మాతకి అధికారికంగా పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కందికుంట

- కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు

కదిరి, జనవరి 31 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత, ఆత్మార్పణ దినోత్సవవేడుకలను బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పార్థసారధి నివాసం నుంచి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కాలీ నడకన ప్రభుత్వం తరుపున గుడికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం హర్షించ దగ్గ విషయమన్నారు. ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంపై ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ వివిఎస్ శర్మ, బిజెపి యువ నాయకులు వంశీకృష్ణ, ఆర్యవైశ్యుల సంఘాలు, ఆర్య వైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల దృష్టికి ఎంపీఈవోల సమస్యలు

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 31 ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యల ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఆ సంఘం రాష్ట్ర జనరల్ అధ్యక్షులు రెడ్డి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలి పారు. గత 10సంవత్సరాలు గా రైతు సేవ కేంద్రలలో పని చేస్తున్నపటికి గత ప్రభుత్వం విఏఏ, విహెచ్ ఏ, విఎస్ఏ లనునియమించి నెల 33000/ రూపాయలు నెల జీతాలు ఇస్తున్నారని, అదే రైతు సేవ కేంద్రలలో 10 సంవత్సరాలు గాడిఎస్సీ ద్వారా రోస్టర్ పాయింట్ ,మెరిట్ బట్టి తీసుకున్న ఎంపీఈవోలు సమాన పని చేస్తున్నపటికి సమాన వేతనం ఇవ్వటం లేద ని,కేవలం కంట తుడుపుగారూ 12000 వేలు ఇవ్వటం చాలా బాధకార విష యం అని మంత్రితో విన్నవిం చారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, భాగ్యలక్ష్మి, తిరుపతియ్య, గంగన్న, మోహన్ నాయక్, బోలి కొండా, లోకేష్, రామకృష్ణ నాయక్, కుమార్, రవి, అశోక్, భవాని జ్యోతి, రమేష్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక శాఖ మంత్రి తో సమస్యలు వివరిస్తున్న ఎంపీ ఈవో సంఘం నాయకులు

ఆంధ్ర, తమిళనాడు జట్లు విజయం సాధించాయి

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 31 ప్రభాతవార్త:

స్పోర్ట్స్ విలేజ్‌లో రెండవ రోజు జరిగిన సౌత్ జోన్ వెటరన్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాంచో ఫ్రెర్రర్ ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మ్యాచ్‌ను ప్రార ంభించారు.ముఖ్య అతిథిగా జామింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ముఖ్య అతిథిగా హాజరైనారు.అయన మాట్లాడుతూ భారతదేశంలో క్రికెట్‌కు ఆదరణ ఉందని నేను కూడా 30 ఏళ్ల వయసులో ఆట నేర్చేకున్నానని అన్నారు. ఎంఎస్ కుమార్,జనరల్ మేనేజర్,గేమ్ డేవలప్ మెంట్, ఏసిఏ,పి .ప్రసన్న కుమార్ ఏసిఏ అపెక్స్ సభ్యుడు,ప్లేయర్ అసోసియేషన్ ప్రతినిధి, వి.భీమ లింగ రెడ్డి,అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఇంచార్జ్ కార్యదర్శి, పి.కె. సాగర్ చౌదరి,ఆడ్మిన్ మేనేజర్,ఏసిఏ సౌత్ జోన్,బివై. నాగప్ప, ఆర్డిటీ అసిస్టేంట్ డైరెక్టర్,వెటరన్ క్రికెట్ అనంతపురం, ఆర్.క్రిష్ణమోహన్ అధ్యక్షుడు వెటరన్ క్రికెట్ అసోసియేషన్ అఫ్ అంధ్రప్రదేశ్, ఎన్.మధుకర్ సెక్రటరీ వెటరన్ క్రికెట్ అసోసియేషన్ అఫ్ అంధ్రప్రదేశ్, విఎస్.పటేల్ వైస్ ప్రసిడెంట్ ప్లేయర్స్ అసోసియేషన్ తదితరులు హాజరైనారు.ఆంధ్ర వర్సెస్ సర్వీసెస్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సర్వీసెస్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 97 పరుగులు చేసింది.ఆంధ్ర వెటరన్స్ 13.4 ఓవర్ల లో 5 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేశారు.ఆంధ్ర వెటరన్స్ 5 వికెట్ల తేడాతో గెలచింది. తమిళనాడు వర్సెస్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేశారు.తమిళనాడు వెటరన్స్ 18.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేశారు.తమిళనాడు వెటరన్స్ 4 వికెట్ల తేడాతో గెలచింది.ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ విజయ్ దళపతి.

మాట్లాడుతున్న మాంచో ఫ్రెర్రర్

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ

విద్యార్థులకు అండగా వైసిపి నిలుస్తుంది

- 5న ఫీజు పోరును జయప్రదం చేద్దాం

అనంతపురం సిటీ, జనవరి 31 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్ మెంట్ అందక పోవడంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేపరిస్థితి ఏర్పడిందని, విద్యార్థులకు అండగా వైసీపీ నిలుస్తుందని, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న ఫీజు పోరును విజయవంతం చేసేందుకై పోస్టర్ల ఆవిష్కరణను శుక్రవారం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, పార్టీ నేతలతో కలిసి జిల్లా కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్‌మెంట్, అమ్మఒడి అందేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఒక్కరూపాయి కూడా ఇవ్వకుండా కళాశాలలో పరీక్షలు రాయించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫీజులు చెల్లించలేక అవమానం భరించలేక విద్యార్థులు ఒత్తిడితో ఆత్మహత్య చేసుకుంటున్న పరనిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రూ.1780 కోట్లు ఫీజు రీయెంబర్స్ బకాయిలు పెట్టిపోతే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే ఆ బకాయిలను చెల్లించారని పేర్కొన్నారు. కవిద్యార్థులకు చెల్లించాల్సిన రూ.3,900 కోట్ల బకాయిలను చెల్లించాలని డిమా ండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో నగరంలోని జడ్పి కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు వైసీపీ శ్రేణులు పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, జిల్లాప్ర ధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, అధికార ప్రతినిధి చింతకుంట మధు, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు శేఖర్‌బాబు, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు సాకే చంద్ర, సైఫుల్లా బేగ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదేవి, చంద్రశేఖర్ యాదవ్, ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, కేశవరెడ్డి, కైలాష్, దత్తుసాయి, నాయకులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, కాగజ్‌ఘర్ రిజ్వాన్, రాధకృష్ణ, శ్రీనివాసులు, అనిల్‌కుమార్‌గౌడ్, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఫీజు పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అనంత, పార్టీ నేతలు

నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 31 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా స్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో వున్న డాటెడ్ ల్యాండ్స్‌ను తొలగించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో వస్తున్న అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం షెడ్యూల్ చేసుకుని జిల్లా స్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో అనంతపురం రెవెన్యూ డివిజన్‌లోని కూడేరు, బుక్కరా యసముద్రం, నార్పల మండలాలకు చెందిన 5 కేసులకు సంబంధించి విచారించగా అందులో రెండు కేసులను ఆమోదించగా మరో రెండు కేసులను తిరస్కరించగా ఒక కేసుకు సం బంధించి పునఃపరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఒ ఏ.మలోల, ఆర్డీఒ కేశవ నాయుడు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కూడేరు, బుక్కరాయ సబుద్రం, నార్పల తహశీల్దా ర్లు మహబూబ్‌బాష, పుణ్యవతి, అరుణ కుమారి, కలెక్టరేట్ ఈ సెక్షన్ సిబ్బంది హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

జిల్లాలోనే అరుదైన తొలి ఆపరేషన్ నిర్వహించిన కిమ్స్ సవేరా వైద్యులు

మెదడులో కణితి తొలగింపు

అనంతపురం సిటీ, జనవరి 31 ప్రభాతవార్త

జిల్లాలోనే తొలిసారిగా అతిపెద్ద కణితిని తొలగించి మహిళకు కిమ్స్ సవేరా వైద్యులు పున:జన్మను అందించారు. కిమ్స్ సవేరా కన్సల్టెంట్ న్యూరోసర్జన్లు డాక్టర్ అనీల్, డా.మురళీలు శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. పులివెందులకు చెందిన ఆదినారాయణమ్మ (58) అనే మహిళ తలనొప్పి, తల తిరగడం, అడుగులు సరిగా పడక పోవడం వంటి సమస్యలు ఏడాది కాలంగా ఉన్నాయని, ఎన్నో చోట్ల చూపించినా ఫలితం లేకపోవడంతో కిమ్స్ సవేరా వైద్యులను సంప్రదించారన్నారు. ఆమెకు పరీక్షలు నిర్వహించగా తలలోని మెదడు ముందు భాగంలో అత్యంత క్లిస్టభాగంలో 5సిఎంల కణితి ఉన్నట్లు గుర్తించడమైందని టెంటోరియల్ మెనింజినోమాలో శస్త్ర చికిత్స చేసి తీయడం చాలా కష్టమని అవి చాలా లోతులోను, మెదడులోని రక్తనాళాలన్నీ ఉండే అత్యంత సంక్లిష్టమైన ప్రదేశాల్లో ఉంటాయన్నారు.

వీటిని తొలగించాలంటే అత్యంత నైపుణ్యంతో పాటు అత్యాధునిక పరికరాలు అవసరం అవుతాయని అలాం టి సౌకర్యాలు కిమ్స్ సవేరా లో ఉండటంతో దాదా పు 5 గంటలపాటు శస్త్రచికి త్సను నిర్వహించి కణితిని తొలగించడం జరిగిందన్నా రు. దీంతో ప్రస్తుతం ఆమె సమస్యలన్నీ తొలగిపోయి సాధారణ స్థితికి చేరుకుంద న్నారు. పెద్ద నగరాలకు ధీటుగా అనంతపురం కిమ్స్ సవేరాలో అత్యాధునిక వైద్య సదుపాయాలు లభిస్తు న్నాయని జిల్లా వాసులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బాధిత మహిళ తనకు పున:ర్జన్మను అందించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధితురాలితో కిమ్స్ సవేరా వైద్యులు

వైఎస్ జగన్‌కు స్వాగతం పలికిన ప్రకాష్‌రెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డి

వైఎస్ జగన్‌కు స్వాగతం పలికిన ప్రకాష్‌రెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డి

వైఎస్ జగన్‌తో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం లండన్ నుంచి బెంగుళూరు ఎయిర్ పోర్టులో దిగారు. జగన్‌మోహన్‌రెడ్డికి పలువురు వైసీపీ జిల్లా నేతలు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, ఎస్ఆర్ఐటి కళాశాల అధినేత ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లాలో ఎస్పీ ఆదేశశాలతో సివిల్ రైట్స్‌డే నిర్వహణ

సివిల్ రైట్స్‌డే నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు సివిల్ రైట్స్ (పౌర హక్కుల దినోత్సవం)ను శుక్రవారం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సిఐలు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులతోపాటు రెవెన్యూ, తదితరభుత్వ విభాగాలు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు.

బిసి, ఈబిసి కార్పోరేషన్ రుణాలకు 30 నుంచి దరఖాస్తు స్వీకరణ

- మొత్తం 29 రకాల స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అవకాశం- ఐదేళ్ల తర్వాత మంజూరు కానున్న రుణాలు

కూడేరు, జనవరి 31 ప్రభాతవార్త

బిసి కార్పోరేషన్ మళ్లీ కళకలలాడుతోంది. ఐదేళ్ల తర్వాత లబ్దిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు టిడిపి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. తొలుత బ్యాంకు లింకేజీతో సబ్సిడి రుణాలను వివిధ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు కార్పోరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. సబ్సిడి రుణాల కోసం మండంలోని బిసి, ఈబిసిలు ఈ నెల 30వ తేది నుంచి దరఖాస్తులు చేసుకునేఉదకు అవకాశం కల్పించారు. మొత్తం 42 రకాల స్వయం ఉపాధి యూనిట్లను స్తాపించుకునేందుకు ఈ నెల 30వ తేది నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. వీటితోపాటు లక్షల యూనిట్ విలువతో జనరిక్ మందుల దుకాణాలనున ఏర్పాటు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించారు. ఫిబ్రవరి 7వ తేది వరకు ఓబిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు దరఖాస్తులను స్వీకరిస్తారని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ కుళ్లాయిస్వామి తెలిపారు.

ప్రజా హక్కుల పరిరక్షణ కోసమే ప్రాజెక్టు-5

అనంతపురం కల్చరల్, జనవరి 31 ప్రభాతవార్త

ప్రజా హక్కుల పరిరక్షణ కోసం మీ కోసం మేమున్నాం అంటూ ప్రాజెక్టు-5 ఆర్గనై జేషన్‌ను ప్రారంభించామని, ఆ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దీపక్ దయానంద్ తెలిపారు. శుక్రవారం నగరంలోని జేఎన్‌టియు సమీపాన గల ఆర్గనైజేషన్ కార్యాలయంలో ప్రాజెక్టు-5 లోగోను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా దీపక్ దయాకర్ మాట్లాడుతూ.. ప్రజా హక్కులను కాపాడటం, ప్రజా అవసరాలకు సహాయం అందించడం, రాజ్యాంగబద్ధమైన విధానాలను అనుసరించడం కోసం ప్రాజెక్టు-5 ఆర్గనైజేషన్ పని చేస్తుందని తెలిపారు. విద్యా, వైద్యం, న్యాయం, ప్రకృతి, సమానత్వం అనే ఐదు ప్రధాన అంశాలపై ఈ ప్రాజెక్టు-5 ఆర్గనైజేషన్ దృష్టి సారించి పని చేస్తుందని దీపక్ దయానంద్ పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 8886